వంటగదులను పరిశీలిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు

మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి, నవంబర్ 30: విద్యార్థులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, వారికి సరైన మౌలిక వసతులు సైతం సమకూర్చడంలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంజేపీగురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, కిచెన్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. పాఠశాలలోని లోపాలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్‌లో ట్యాప్స్ లేవని, ప్రహరీకి గేట్ లేదని, దీంతో రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు పర్మిషన్ లేకుండా స్కూల్‌లోకి రావడం, పిల్లలను తీసుకెళ్లడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని హెచ్ఎం, ఉపాధ్యాయులు గండ్ర దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిందని, గురుకులాల్లో రోజు ఏదో ఒక చోట విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దీనికి ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ వైఫల్యమే కారణమన్నారు. ఫుడ్ పాయిజన్‌లో బీఆర్ఎస్ హస్తం ఉందని మంత్రి సీతక్క ఆరోపించడం దురదృష్టకరమన్నారు. వారి అసమర్థతతో జరిగిన లోపాలను ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఆపాదించడం సరికాదన్నారు. వ్యవస్థలో లోపాలను సరిచేయాల్సింది పోయి, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న ప్రతిపక్షంపై ఎదురుదాడి చేయడం సరికాదని హెచ్చరించారు.

ఫోన్‌లో మంత్రి పొన్నంకు వినతి

జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఇప్పటి వరకు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయలేదని, వేడి నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు రెండు రోజులకు ఒకసారి స్నానం చేయడం వల్ల చర్మ వ్యాధులు రావడంతో పాటు అనారోగ్యం బారిన పడుతున్నారని మంత్రి పొన్నంకు గండ్ర ఫోన్‌లో వివరించారు. సోలార్ హీటర్స్ ఏర్పాటు చేసి వేడి నీటిని అందించాలని, బాత్ రూమ్స్‌లో ట్యాప్స్, ప్రహరీకి గేట్ అమర్చడంతో పాటు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల్ల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్, మాజీ సర్పంచ్ దానివేని రాములు, ముడుపు రవీందర్, దేవునూరి కుమారస్వామి, బొల్లేని రవీందర్‌రావు, గడ్డం రాజు, శనిగరపు శ్రీనివాస్, బత్తిని నరహరి ఉన్నారు.

రూ.వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కాటారం, నవంబర్ 30 : ఆటో ఓనర్స్, డ్రైవర్స్‌ను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీ సమావేశాల్లో రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తూ ప్రకటన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం జేఏసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ల ప్రతినిధులతో పేట బక్కయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవికుమార్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం తీసుకురావడంతో ఆటోలకు గిరాకీ పడిపోయిందన్నారు. 65 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ల నాయకులు బక్కయ్య, శంకర్, తిరుపతి, శ్రీను, స్వామి పాల్గొన్నారు.

WANTED

jobs Apply Now!

★Wanted Senior Business Development Manager with Hospital Exeperience for a Reputed Hospital. Cont: 9347483888
NTW-000

★Wanted Assistant Doctors, Accountants, Front Office, Executive, Insurance Executives, Lift Boys, for a Reputed Hospital Cont: 9949499959, 7337222112
NTW-000

★Next VV Marketers Private Limted. We are hiring Solar Technicians. Quali: ITI/Diploma, Experience Freshers also can apply. Cont: 9618290901.
NTW-000

CHANGE OF NAME

I, **Botla Hepshiba Rani** (New name) previously called **D. ephceeba Rani** (old name) R/o H.No. 4-6-115/1, Dharmakncha, Jangaon-506167. TG, India and solemnly declare.

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

BUSINESS OFFER

★**బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు** కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డబుల్ బెడ్‌రూంలు ఎప్పుడిస్తరు?

- **మున్సిపల్ కౌన్సిల్‌లో నిలదీసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు**
- **అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య రసాభాస**
- **గరంగరంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం**

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వెంకటరాణీ, పక్కన అదనపు కలెక్టర్

కృష్ణకాలనీ, నవంబర్ 30 : భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ సెగ్గం వెంకట రాణి సిద్ధు అధ్యక్షతన గరంగరంగా జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ విషయమై జరిగిన చర్చలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య సుమారు గంటసేపు తీవ్ర గొడవ జరిగింది. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ నూనె రాజు పార్టీ కౌన్సిలర్లతో కలిసి, బీఆర్ఎస్ ప్రభుత్వం 11వ వార్డు భాస్కర్‌గడ్డలో 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని, కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు సర్వే చేసి నిరుపేదలను గుర్తించి 392 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. కలెక్టర్ సమక్షంలో డ్రా తీసి ఇంటి, బ్లాక్ నంబర్లు కూడా కేటాయించినట్లు తెలిపారు. కానీ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాదిగా లబ్ధిదారులకు పట్టాలివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నదని ఆరోపించారు. దీంతో చేసేదేమీ లేక లబ్ధిదారులు అనేకసార్లు ధర్నా, రాస్తారోకోలు కూడా చేశారని సభ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు పట్టాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. వెంటనే లేచిన కాంగ్రెస్ కౌన్సిలర్ ముంజాల రవీందర్ నాటి ఎంపికలో అవకతవకలు జరిగాయని అనడంతో, వెంటనే లేచిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు అవకతవకలు జరిగాయన్న కౌన్సిలర్ నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సభ్యుడనే విషయం మర్చిపోవద్దన్నారు. బీఆర్ఎస్ కండువా వేసుకొని డ్రాలో పాల్గొన్న ఫొటోలు కూడా తమ వద్ద ఉన్నాయని, అప్పుడు అర్హులైనప్పుడు ఇప్పుడెందుకు కాదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలతో ఫైవ్ మెన్ కమిటీ వేయడంతో వారికి దగ్గర ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారని, ఎవరిని అడిగి కమిటీ వేశారని మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కౌన్సిలర్లు అడిగారు. తమకు తెలియదని వారు సమాధానం ఇవ్వడంతో ఫైవ్ మెన్ కమిటీ ఎంపిక చేసిన వారిని పక్కనపెట్టి గతంలో ఎంపిక చేసిన వారికి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెజార్టీ సభ్యుల ఆమోదంతో గతంలో ఎంపిక చేసిన 392మందికే ఇండ్లు ఇచ్చేందుకు తీర్మానం చేయించారు. 13వ వార్డు కౌన్సిలర్ మంగళ తిరుపతి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గంజాయి రవాణాను అరికట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, తమకు 15రోజులు సమయం కావాలన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే– 2 ఇంక్లైన్ వరకు జరుగుతున్న రోడ్డు పనులు, మినీ స్టేడియం పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ లీకేజీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

కమిషనర్‌పై కౌన్సిల్ ఫైర్

సిబ్బంది, అధికారులు కార్యాలయానికి సమయానికి రావడం లేదని, ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో తెలియడం లేదని, కనీసం కమిషనర్ రాజేశ్వర్ వారిని కట్టడి చేయడంలేదని సభ్యులు ఫైర్ అయ్యారు. వెంటనే ఫింగర్ ప్రింట్ మిషన్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. ఏరియర్స్ పేరుతో కార్మికుల వద్ద కమిషనర్ డబ్బులు వసూలు చేశారని, పత్రికల్లోకి ఎక్కి మున్సిపాలిటీ పరువు తీయడమేంటని బీఆర్ఎస్ కౌన్సిలర్లు నూనె రాజు, జక్కుం రవికుమార్, ముంజంపల్లి మురళీధర్ ప్రశ్నించగా ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. మున్సిపల్ వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రమేశ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పీ సునీల్‌కుమార్, ఇంజినీర్ మానస, అకౌంట్స్ ఆఫీసర్ వై అశోక్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సరిహద్దు మండలాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

వెంకటాపురం(నూగూరు)/ వాజేడు, నవంబర్ 30 : భద్రచలం నియోజకవర్గంలోని రాష్ట్ర సరిహద్దు మండలాలైన వెంకటాపురం (నూగూరు), వాజేడు మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం ఆయన రెండు మండలాల్లో కలెక్టర్ టీఎస్ దివాకరతో పర్యటించారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని బీసీ మర్రిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమీపంలో సీసీ రోడ్లు పనులకు, వాజేడు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణంతోపాటు పలు సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. స్వయం సహాయక సంఘాలకు పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ, మహిళకు మంజూరైన కిరాణా షాపును ప్రారంభించారు. వెంకటాపురం (నూగూరు) ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. వెనుక బడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయిస్తాయని అన్నారు. కార్యక్రమాల్లో ఆర్డీవో వెంకటేశ్, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, డీడబ్ల్యూవో శిరీష, డీసీవో సర్దార్ సింగ్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సీడీపీవో ధనలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, ఏపీఏం లక్ష్మీదుర్గ, మండల అధికారులు పాల్గొన్నారు.

వంగపెల్లి చెరువు ఆయకట్టుకు క్రాప్ హాలిడే..

గణపురం, నవంబర్ 30 : రామప్ప నుంచి మండలకేంద్రంలోని గణప సముద్రం చెరువు వరకు జరుగుతున్న రామప్ప ఫీడర్ చానెల్ పనుల నేపథ్యంలో మండలంలోని బుద్దారం వంగపెల్లివాణి చెరువు, కేశాపూర్ ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని ఐబీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 యాసంగి పంటకు క్రాప్ హాలిడేగా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయకట్టు రైతులు సహకరించాలని కోరారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఏటూరునాగారం, నవంబర్ 30 : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కరాటేలో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. ఢిల్లీలో డిసెంబర్ 8నుంచి 15వరకు నిర్వహించే జాతీయస్థాయి టోర్నమెంటులో చామర్తి ఐశ్వర్య, వసంత విశాల్, బానోత్ అన్వేష్, గూడూరి హర్షవర్ధన్, వాసం వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ అబ్బు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం సాయంత్రం ములుగులో మంత్రి సీతక్క సన్మానించారు. విద్యార్థులు, మాస్టర్ అబ్బును సన్మానించి అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని

గోవిందరావుపేట, నవంబర్ 30 : ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ముండ్రాతి హర్షిత రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. పస్రా నాగారం పాఠశాలలకు చెందిన హర్షిత మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు.

విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

విద్యార్థి సంఘాల నాయకులు..పాఠశాలల బంద్ విజయవంతం

ములుగురూరల్/మంగపేట/ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు)/వెంకటాపూర్/కృష్ణకాలనీ, నవంబర్ 30 : ఇటీవల గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురికావడం, చనిపోయిన ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చేపట్టిన బంద్ విజయవంతమైనట్లు వారు తెలిపారు.

ఎస్సైని సన్మానించిన ఎస్పీ

ములుగురూరల్, నవంబర్ 30 : ములుగు పీఎస్‌లో ఎస్సైగా పనిచేసి పదవీ విమరణ పొందిన ఎస్సై కర్ణారావును శనివారం ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కార్తిక దీపోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కాళేశ్వరంలో కార్తిక దీపోత్సం

మహదేవపూర్ (కాళేశ్వరం), నవంబర్ 30 : కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకుడు టీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులతో సామూహిక దీపోత్సవం నిర్వహించారు. మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుంచి ఉచితంగా పంపిణీ చేశారు. భక్తులకు పసుపు, కుంకుమ, అక్షితలు, గాజులు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

మంగపేటలో వెలసిన పోస్టర్లు

మంగపేట/ వాజేడు, నవంబర్ 30 : 'మావోయిస్టులకు ఆదివాసీల ప్రాణాలంటే లెక్కలేదా? మావోయిస్టులను తరిమికొడతామంటూ' మంగపేట తహసీల్, మండల పరిషత్ కార్యాలయం, పలుపోట్ల గోడలపై, వాజేడు మండలం చెరుకూరు, ధర్మవరం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన శనివారం ఆదివాసీ ఐక్యవేదిక పేర పోస్టర్లు వేలిశాయి. పోస్టర్లలో మావోయిస్టుల విధానాలను ఖండిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. ఇటీవల హతమైన వాజేడు మండల పెనుగోలుకు చెందిన పంచాయతీ కార్యదర్శి ఉయికే రమేశ్, అతని సోదరుడు అర్జున్ ఫొటోలను ప్రచురించి ఇంకా ఎంత మంది ఆదివాసీలను హతమారుస్తారు అని ప్రశ్నించారు. ఆదివాసులను అడవులలో తిరగొద్దని, ఇన్‌ఫార్మర్ నెపంతో గొడ్డళ్లతో హతమార్చడం ఎంటి? అని పేర్కొన్నారు. మీ ఉనికి కోసం మా అమాయక జీవితాలు బలి కావాల్సిందే నా? మా ఆదివాసీలపై ఇంకెన్నాళ్లు మీ అరాచకాలు ? అని మావోయిస్టులను ప్రశ్నిస్తూ పోస్టర్లలో ఉంది. మావోయిస్టులను తరిమికొడదాం, అడవిని రక్షించుకుందాం, ఆదివాసీ ప్రజలారా ఇప్పటికైనా మేల్కొందాం అంటూ ఆ పోస్టర్లలో ముద్రించారు. డిసెంబర్ 2 నుంచి 8 వరకు మావోయిస్టుల పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో ఈ పోస్టర్లు వెలువడం చర్చనీయాంశంగా మారింది.

విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కృష్ణకాలనీ, నవంబర్ 30 : జిల్లాలో డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిసెంబర్ 1నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలను విద్యుద్దీకరణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన కూడళ్లను విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు సుభాష్‌నగర్ కాలనీలోని, సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఒక్కో శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. వాటిని డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీపీఆర్వో శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం ఆయన అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి మాట్లాడారు. నేటి నుంచి 9వ తేది వరకు ప్రభుత్వం నిర్దేశించిన శాఖల వారీగా సంవత్సర కాలంలో సాధించిన ఫలితాల ప్రగతిని వివరించే విధంగా కార్యక్రమాలను చేపట్టి నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు.

మహదేవపూర్ వాసికి అరుదైన గుర్తింపు

వరల్డ్ పిక్టోరియల్ ఫొటోగ్రఫీ డే అవార్డు అందుకున్న రాజు

అవార్డు అందుకుంటున్న పంతకాని రాజు

మహదేవపూర్, నవంబర్ 30 : మండల కేంద్రానికి చెందిన ఫొటో గ్రాఫర్ పంతకాని రాజు వరల్డ్ పిక్టోరియల్ ఫొటోగ్రఫీ డే అవార్డుకు ఎంపికయ్యాడు. 'ఆదివాసీ జీవన కళా సౌందర్యం'పై రాజు తీసిన ఫొటోకు 'పిక్టోరియల్' 'కళాత్మక' ఉత్తమ ఛాయా చిత్రకారుడి అవార్డు లభించింది. శనివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్ రావు, యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ గంగాధరరావు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బాధ్యుడు మధు బాబు, కార్యక్రమ సమన్వయకర్త తమ్మ శ్రీనివాస్‌రెడ్డి రాజుకు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. ప్రకృతి, సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా, కళాత్మకంగా భద్రపరిచే పిట్రోరియల్ ఫొటోగ్రఫీలో అవార్డు రావడం సంతోషంగా ఉందని రాజు అన్నారు.

స్ట్రక్చర్ మీటింగ్‌లో సమస్యలపై చర్చ

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

కృష్ణకాలనీ, నవంబర్ 30 : పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 28న జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో పది రకాల డిమాండ్లపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మెరిట్ స్కాలర్షిప్ ఇంతకుముందు రూ. 2వేల ర్యాంకు వరకే ఇచ్చేవారని, ఇప్పుడు రూ.8వేల వరకు ఇవ్వాలని కోరమన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, గంగసరపు శ్రీనివాస్, నాయకులు నూకల చంద్రమౌళి, ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్, హైమద్, సత్యనారాయణ, సదానందం, కార్మికులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జీఎస్ఆర్

కృష్ణకాలనీ/ చిట్యాల, నవంబర్ 30 : రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, కాశీంపల్లి, జంగేడుతో పాటు భూపాలపల్లి మండలం గుడాడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రాలను, చిట్యాల మండలం ఒడితల గ్రామంలో 33/11 కేవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన, నైన్‌పాకలో సబ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాని రైతులకు సూచించారు. తూకం విషయంలో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌తో నైన్‌పాక, చైన్‌పాక, వరికోల్‌పల్లి గ్రామాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్ పరిధిలో గుడిసెలు వేసుకొని ఉన్న నిరుపేదలకు ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నాపాక ఆలయాన్ని సుందరీకరిస్తామన్నారు. వరికోల్‌పల్లిలోని భూ ఆక్రమణదారులను తొలగించి కాస్తులో ఉండి భూమి దున్నిన పేద రైతులకు పట్టాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు దేవన్, నాయకులు మంగళపల్లి బాలరాజు, బడితల స్వామి, ప్రసాద్, గుమాస భూమయ్య, గోగుల మదన్మోహన్, బుర్ర కొమురయ్య, పులి వేణు, కౌన్సిలర్లు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవీ సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కామెడి రత్నాకర్‌రెడ్డి, విద